# వరంగల్ మహా నగరపాలక సంస్థ - వరంగల్

1. ఆర్.ఓ.సి.నెం.జి. G1/5667/2016. Row: 53/16 1-4-16 తేది : 30/3/2016.
2. అనుమతి నెం. ( 215 ) బి.ఏ. నెం. 347/15-16

## వరంగల్ మహా నగర పాలక సంస్థ కమీషనర్ గారి ప్రొసిడింగ్స్

శ్రీ/శ్రీమతి T. గౌరవి @ K. గౌరవి W/o కీర్తి శ్రీనివాస రావు.
Plot no: 223, Sy. no: 1069,
T.N.G.O's కాలనీ, ములుగు, హన్మకొండ.

విషయము : క్రింది మరియు మొదటి అంతస్తు RCC నివాస భవనం.
కట్టడపు నిర్మాణమునకు అనుమతి

రిఫరేన్ శ్రీ/శ్రీమతి T. గౌరవి @ K. గౌరవి W/o కీర్తి శ్రీనివాస రావు.
గారి అర్జీ తేది 16/3/2016

**ఆర్డరు :**

ఆంధ్రప్రదేశ్ మహా నగరపాలక సంస్థ చట్టంలోని సెక్షన్ 428, 433 క్రింద ఆమోదము కట్టుబడి అనుమతి శ్రీ/శ్రీమతి T. గౌరవి @ K. గౌరవి W/o కీర్తి శ్రీనివాస రావు గారికి ఈ దిగువ వివరించబడిన షరతులతో క్రింది మరియు మొదటి అంతస్తు RCC నివాస భవనం ప్లాను ప్రకారంగా కట్టుకొనుటకు / పునర్నిర్మాణము చేయుటకు ఉత్తర్వు ఇవ్వడమైనది.

1. కట్టడం యిందు వెంట జతపరిచిన ప్లానులో వివరించబడిన సెక్షనుల ప్రకారము సహజముగా గట్టి నేల నుండి సరియైన పునాదితో కట్టవలెను.
2. 2 మీటర్ల ఎత్తుకు మించని ప్రహరి గోడ తప్ప కట్టడంలోని ఏ భాగమైనను వీధి అంచునకు 1.5 మీటర్లలోపు గాని లేక వీధి అంచునకు బిల్డింగ్ లైసెన్స్‌కున్నూ మధ్య జాగాలో గాని కట్టరాదు. గేటు తలుపులు వీధిలోనికి చొచ్చుకొని తిరిగి ఉండరాదు. ప్రతి బిల్డింగ్‌నకు వీధి మధ్య భాగము నుండి 6.5 మీటర్లకు తక్కువ గాని దూరము ఉండవలెను.
3. నివేహనము యొక్క మొత్తము విస్తీర్ణములో మూడవ వంతు కంటే తక్కువ కాని స్థలం ఖాళీగా ఆకాశమునకు అగుపడునట్లు వదిలిపెట్టవలెను. కట్టడము వెనుక పట్టు సదరు కట్టడమునకు చెందిన జాగలో ఒకవైపు నుండి దానికి ఎదురుగా యున్న రెండవ వైపునకు మూడు మీటర్ల వెడల్పు ఖాళీగా ఉంచవలెను.
4. నివాసయోగ్యమగు ప్రతి గది యొక్క లోపలి విస్తీర్ణము 9 చదరపు మీటర్లకు తక్కువ ఉండరాదు.
5. ఇంటిలోని మురికి నీరు మునిసిపల్ మురుగు కాలవలో పడునట్లు సరైన జలధారి కాలువ కట్టవలెను.
6. ఇంటి నివాసములో ఒకవైపు డిజైన్ ప్రకారం సెప్టిక్ ట్యాంక్ దొడ్డి కట్టవలెను.
7. ఈ ఉత్తర్వు అందిన **36** నెలలలోపున కట్టడం పూర్తి చేయవలెను. అట్టు పూర్తి కాని యెడల ఒక నెల ముందుగా తిరిగి అనుమతి పొందవలెను. అంతవరకు పూర్తిగా ఆపు చేయవలెను.
8. అంగీకరించబడిన నివేశముల యొక్క కట్టడముల యొక్క ప్లానుల ప్రకారం వివరముల ప్రకారం తప్ప మరియు చట్టములో బిల్డింగ్ రూల్స్‌లో కోరబడిన విధులకు ఉప విదులకు విరుద్ధముగా ఏ పని చేయరాదు.
9. అంగీకరించబడిన నివేశపు కట్టడంల యొక్క ప్లాను సెట్టునొక దానిని కట్టడం యొక్క నివేశములలో అన్ని వేళల యందు పని జరుగుచున్నప్పుడు ఉంచవలెను. కమీషనరుగారు గాని లేక ఆయనచే అధికారము ఇవ్వబడిన ఏ ఇతర ఉద్యోగినైనను తనిఖీ చేయుటకు ఎల్లవేళల అట్టి ప్లాను లభ్యముగా ఉండునట్టు ఉంచవలెను.
10. కట్టడం పూర్తి యగుట లేక కట్టడం ఆక్రమించుట వీటిలో ఏది ముందు జరుగునో అది జరిగిన 30 దినముల లోపల కమీషనరు గారికి తప్పక తెలియపర్చవలెను.
11. మునిసిపల్ హెల్త్ ఆఫీసర్‌గారి నుండి సర్టిఫికెట్ పొందునంత వరకు కట్టడమును ఆక్రమించరాదు.
12. అంగీకరించబడిన ప్లానులకు బిన్నముగా ఏవైన మార్పులు చేయించిన యెడల ముందుగా అనుమతి పొందవలెను.
13. ఈ ఆర్డరు పర్మిషన్ ఇవ్వబడే స్థలము యొక్క గాని బిల్డింగ్ యొక్క గాని యాజమాన్యపు హక్కు ఆధారంగా చెల్లనేరదు.
14. అర్బన్ ల్యాండ్ సీలింగ్ మరియు రెగ్యులేషన్ చట్టం 1976 నిబంధనలకు లోబడి ఈ అనుమతి ఇవ్వబడడం జరిగినది.
15. కాలుష్య నివారణకై ఇంటి యజమాని తన ఇంటి ప్రాంగణం యందు లేక ఇంటి ముందు చెట్లు నాట వలయును. కనీసము ఒక చెట్టును తప్పక నాటవలెను.
16. భూగర్భ నీటి మట్టం పెరుగుట మరియు నీటి సమస్య పరిష్కారానికి ఇంటి కప్పపై మరియు ఆవరణలో పడిన వర్షపు నీరును రీచార్జి చేయుటకు రీచార్జి గుంటలు తప్పనిసరిగా ఏర్పాటు చేయవలెను.
17. ఇంకుడు గుంతల నిర్మాణం తప్పనిసరిగా చేపట్టవలెను.
18. మాస్టరు ప్లాను రోడ్డు క్రింద పోవు స్థలము 6.31 చ.మీ. 33.00' రోడ్డు వెడల్పు క్రింద.

కమీషనర్ తరుపున 30/3/2016
వరంగల్ మహా నగరపాలక సంస్థ, వరంగల్.

Scanned by CamScanner